
# పీత కష్టాలు

కె.కె. రఘునందన

అవును మరి! పీత కష్టాలు సీతమ్మకూడా రావు! తన కొడుక్కి ఎవరూ సహాయం చేయలేదని గొణుక్కున్న మాస్టారికి మరుసటేడు కానీ జ్ఞానోదయం కాలేదు. ఆ కథా క్రమం బెట్టిదనిన...!



ఖుషీగా తిరగటానికీ, నాలుగు జంక్షన్లూ చుట్టి రావటానికీ స్వేచ్ఛగలందులకే మగరాయుళ్లన్నారంటే నే న్నమ్ముత గాని, ఆడాళ్ల కంటే మగవాళ్లకే భోగట్టా లెక్కువ తెలుసంటే మాత్రం నే న్నమ్మను గాక నమ్మను.

పై నంగతి నేను సోదాహరణంగా వివరింపదలిచా!

వందనరావు నే నెరగని మనిషి కాదు. తెల్లార్లేస్తూనే సుబ్బయ్య టీ కొట్లో మొదలు, సాయంత్రం బొంకుల దిబ్బ దగ్గర నాగభూషణం మసాలా స్టాల్ దాకా మా ముఖాలు అభిముఖా లవుతూనే ఉంటాయి.

అయితే వందనరావుకు ఇన్విజిలేషన్ వేసిన విషయం నా కంటే మా ఆవిడ కెట్లా ముందర తెలిసిందో కాని, భోజనాలప్పుడు ఆ నంగతి కక్కింది.

"నీ కెట్లా తెలిసింది?" నివ్వెరపోయి అడిగేశా.

"పిన్నిగారు చెప్పారండీ!" చాటంత ముఖం చేసుకుని చెప్పింది.

పిన్నిగా రంటే అప్పుకీ, సొప్పుకీ వచ్చే వీరమ్మగారు. అలనాడు మన్ను తిన్నందుకు నోరు తెరవమన్న యశోదమ్మ కృష్ణుడి నోట్లో పధ్నాలుగు లోకాలూ గాంచినట్లు మనకు పురాణముఖంగా పరిచితం. కాని వీరమ్మగారు నోరు తెరిస్తే మాత్రం, ఊరి బాగోతాలు బట్టబయ లవుతా యన్నది మాత్రం పచ్చి నిజం.

"అయినా వందనరావుకు ఇన్విజిలేషన్ వేస్తే మన కేంటట?" నిర్లిప్తంగా పెరుగుపచ్చడి కలుపుకుంటూ అన్నాను.

"అ దేంటండీ! అట్లా తీసిపారేస్తా రేం? మన సింధూర్ గురించి చెప్పరూ!" నిలేసింది.

"అయినా చెప్పే దేంటట?"

"అయ్యో! మీ కన్నీ చిన్నపిల్లలకు చందమామ కథ చెప్పుకొచ్చినట్లు చెప్పుకురావాలి. సింధూర్ సెవె న్తేమో!"

"కా ద నెవరన్నారు?"

"మరి వాడికి లెక్కలు, ఇంగ్లీషు డౌ టని మనకు తెలియదూ!"

"అ దేంటే సింధూర్‌కి ట్యూషన్ పెట్టించాగా!"

"వాడి మొహం! ట్యూషన్ పేరు పెట్టి ఆ టీచర్ మొహాన వంద తగలేస్తున్నాం. డబ్బు కాశపడి మందకి మంద పెట్టుకుని చెబుతున్నాడు. ఏం బోధపడి చస్తుంది చెప్పండి!..."

అయితే నా జీతంలో ప్రతి నెల వంద నోటు హూష్ కాకి ... ఇచ్చిన 'అర్థా'నికి అర్థం ఉంటే నే బాధపడను. తగలేసిన కాడికి తగలేశా కానీ అసలు విషయంలోకి రమ్మన్నట్లు చూశాను.

"వందనరావుతో చెప్పండి - మనవాడి రూంలో పడితే కాస్త చూడమని." ఉపదేశం మొదలు.

వందనరా వసలే ఎడ్డెమంటే తెడ్డె మనే వ్యక్తి. జి.వో. నెంబర్ల నుంచి స్టేట్ మినిస్టర్ల ఫోన్ నెంబర్ల దాకా అంత కంఠోపాఠమే.

ఏమాత్రం తెలియక వాగామో, మసైపోయినట్లే లెక్క. ఒకవేళ మన విషయంలో రూఢి ఉన్నా అది మనంతట మనం రద్దు చేసుకునేదాకా వాదన విరమించడు. అటువంటి వందనరావును నేను వెళ్లి, కాళ్లా వేళ్లా పడి బతిమిలాడి 'మా వాడి నెంబరిదిరా, నాయనా! స్లిప్ పెట్టినా, బుర్ర తిప్పినా కాస్త నా మొహం మా వాడిలో చూసి దయతో చూడమని చెప్పాలా!'. వీ ల్లేదు. నా అంతరంగనాథుడందుకు ససేమిరా ఒప్పుకో నని సమ్మె మొదలెట్టాడు.

ఈ విషయం దాటవేసి, "అయినా ఎందరో టీచర్లను వేస్తారు. మనవాడి రూంలో వందన రావు పడతా డనే గారంటీ ఏమిటి?" అన్నాను.

స్వయం కృషితో ఒక్కో మెట్టు ఎక్కి పైకి వచ్చిన నా కిటువంటివి విరుద్ధాలే. మరి నే న్నా కొడుకుని అడ్డదారిలో పంపాలని ఎలా చూస్తాను?

"అయ్యో రాత! వందనరావు కాకపోతే అతను చందనరావుతో చెబుతా డు. మీకు లోకం పోకడ అర్థం కాదు. ఎవరిని ఏ రూంలో వేస్తారో తెలుసుకుని సింధూర్‌ను తీసుకెళ్లి ఆ మాత్రం చూపించలేరూ! పోనీ కనీసం నెంబరయినా

ఇవ్వవచ్చు కదా!'' అంది ప్రసక్తిని తిరగబెడుతూ.

మరి నా అంతరంగనాథుడు నమ్మె విరమించేశా డండీ!

కాని ఎటూ కాని టైము. వందనరావు ఏ బార్‌లో ఉంటాడో, ఏ క్లబ్‌లో కాలక్షేపం చేస్తున్నాడో? వాడిని వెతుక్కోవటం కంటే రేపు నేరుగా ఎగ్జామినేషన్ సెంటర్‌కు వెళ్ళి చెప్పే గో డేదో చెప్పుకుంటే సరి.

ఎందుకయినా మంచి దని చెప్పి ఓ సారి సింధూర్‌ని గదిలోకి పిలిచాను. చదువుతున్న పుస్తకం మధ్యలో వే ళ్ళుంచి పట్టుకుని వచ్చి నిలుచున్నాడు.

"ఏరా! లెక్కలు, ఇంగ్లీషు డవు టని ననుగుతున్నావట! చదవలేదురా, రాస్కెల్!'' చీవాట్లు మొదలెట్టాను.

వాడికి నా ఎదురుపడట మంటేనే మహా భయం! మాటా, మంతీ మ రేముంటాయి. అందుకే కొరకొర వాడిని మింగేసేటట్లు చూసి పంపేశాను. ఎంచేత నంటే వాడి మనసును కరాబు చేస్తే పేపరు కరాబు చేస్తా డన్న భయం నాది.

మర్నాడు ఉదయం ఎనిమిది గంటలకు పరీక్ష. పాపం! కొడుక్కంటే తనే పరీక్ష కెళ్ళున్నంత బెంగపడిపోయి నన్నూ, వాడినీ తెల్లారుజామునే ఉమ్మడిగా లేపేసింది. రాత్రి నవలా పఠనం దీర్ఘం అయినందువల్ల నిద్రలేమి బలంగా అల్లుకోవడంతో అటూ, ఇటూ దొర్లి కాని లేవలేకపోయాను.

ముప్పావుగంట ముందే పరీక్ష సెంటర్ బయట నిలుచున్నాం. గేటు తీయలేదు. మరో ఘడియకు భస్మారావు స్కూటర్ మీ దొచ్చి స్టాండు వేసి ఎటో చూస్తూ నిలుచున్నాడు.

ఓహ్! భస్మారావు! ఎం తదృష్టం! వాడికి చెప్పి వదిలా మంటే చాలు ఒక ఊపు ఊపి వదిలేస్తాడు.

"హలో! నేను చాలా లక్కీ! వీడు మా వాడు'' ఆదుర్దాగా అన్నాను నేను.

"నాకు తెలుసు.''

"ఇది వాడి నెంబర్.''

"నాకు తెలియదు.''

"అయితే గుర్తుంచుకో.''

"నే నెందుకూ గుర్తుంచుకోవటం?''

"వాడిని కాస్త కనిపెడత వని ...''

"కనిపెట్టేది వాచర్స్. నేనూ అటువంటి వాచర్ కోసమే ఈ నెంబరు పట్టుకుని వాచ్ చేస్తున్నాను'' అన్నాడు.

అంటే వాడూ నా బాపతే. వెంటనే వాడిని వదిలిపెట్టాను. లేకపోతే నా క్కాంపిటీషన్ కాడూ? ఒ క్కో క్షణం గడుస్తున్న కొద్దీ బెల్లం వాననకు క్రమేపీ చీమలు చేరుతున్నట్లు విద్యార్థులు, వాచర్లు, పేరెంట్సూ చేరుతున్నారు.

మరో క్షణంలో నా దగ్గర చేరిన శ్రీగుప్తను చూసి భస్మారావు బాపతే అని భ్రమపడ్డాను. కాని అతను వాచర్.

శ్రీగుప్తకి చెబుదా మనుకునేంతలోనే అతడిని ఎవరో గభాల్న భుజం మీద చె య్యేసి చనువుగా లాక్కుపోయారు. మరోవైపు చూశాను. వందనరావు కనిపించాడు. నా పరిస్థితి అతనికి అనుమానాస్పదంగా తోచినట్లుంది. అందుకే మొహం చాటు చేసుకుంటూ పక్క తోవ నుంచి లోపలకు వెళ్ళున్నాడు.

అయినప్పటికీ వదిలితే ఒట్టు. చూపించా మా వాడిని. నెంబ రిచ్చాను. ఎగాదిగా చూసి, నెంబ రిచ్చిన స్లిప్‌ని నా చేతుల్లోనే కుక్కేశాడు.

"సారీ, శుభకర్! ఈ సారి కలెక్టర్ మహా స్ట్రిక్ట్! ఏది జరిగినా మా పీకలకు చుట్టుకుంటుంది'' అని అరటి దవ్వ తరిగినంత సులువుగా చెప్పి నిష్క్రమించాడు.

వందనరావు సంగతి నాకు తెలియదా! అయినా మా ఆవిడ వెర్రి గానీ, మొత్తం ఆరు రూముల అధిపతులూ [వాచర్స్] నే నెరిగిన వారే. చరణదాస్, శ్రీగుప్త, వందనరావు, అరుణమణి, చిత్రరంజన్, శ్రీనిధి.

ఇక అర్జీ టైము లేదు.

శ్రీగుప్తకి మా వాడిని చూపించి, నెంబరు కూడా ఇచ్చాను.

"ముప్పయి నాలుగువందల పదకొండు కదూ! ఒకే. ఒకే! నే చూస్తాగా!''

అప్పుడే చిన్న గుండె నిబ్బరం.

ఎందుకయినా మంచిది మిగతా వారికి కూడా పరిచయ కార్యక్రమం కొనసాగిస్తే సరి. వెళ్ళి ఒక్కొక్కరినీ కలిశాను. నాలాంటి వక్షు లన్నీ చుట్టుముడుతున్నాయి. ఎవరి బాధ వారిది. కొందరు పెద్దగా పట్టించుకున్నట్లు ప్రదర్శన. మరి కొంద రేమో చూద్దాం, చేద్దా మనే రకాలు.

లోపలి కెళ్ళి డ్యూటీ చార్టులో ఎవ రెవరిని ఏ రూమ్‌కి కేటాయించిందీ తెలుసుకుంటే పోతుంది కదా! చొరబడబోయాను. గేట్‌మెన్ అడ్డేశాడు. "వాచరా?'' అ నడిగాడు. కా దని అడ్డంగా త లూపేశాను. వెనక్కి పంపేశాడు. నా నిజాయితీ నోరు నొక్కి - వాచరంటే ఏం పోయిం దని?

పోనీ, ఇందరిలో ఎవరో ఒకరు సహాయం చేయకపోరు. ఈ సెంటర్ లిబరల్ అని బాగా పేరుమోసింది. తన పేరుని ఈసారి కూడా మోస్తుం దని ఆశ.

బెల్ కాగానే సింధూర్‌ని లోపలకు పంపి, నే నింటికి చేరాను. అంత కళ్ళతోటి ఎదురు చూస్తోంది శ్రీమతి. భోగట్టా కోసం గబగబా వచ్చేసింది.

"నీ మటుకు ను వ్వేదో అనుకున్నావు గాని, అక్కడ నా మనసెంత చచ్చిపోయిందో నీకు తెలియదు. ఛ!'' విసుగ్గా అన్నాను.

మళ్ళీ మామూలే! నాకు ప్రాసీ డవటం తెలియదట. ఎవరితో ఎలా మాట్లాడాలో తెలియదట. అంతే! మరి నే మాట్లాడితే ఒట్టు.


ఇంటి కొచ్చాక మా వాడిని అడిగితే ఇంగ్లీషు ఒడ్డెక్కిపోతుం దట. మా ఆవిడలో ఊరంత ఊరట.

"ఎవర్రా, వాచర్?'' అడిగాను.

"శ్రీనిధి మాస్టారు'' చెప్పాడు.

"పాపం! ఆయన చాలా మంచాయన. నీకు బాగా హెల్ప్ చేశాడు కదూ!'' మా ఆవిడ సంతోషం.

"ఏం కాదు, ఒక్క బిట్ చెబితే ఒట్టు. అన్నీ నా




స్వంతంగా రాశాను. మెయిన్ పేపర్లో మాత్రం రెండు ప్రశ్నలు వదిలిపెట్టాను.'' - వాడి జవాబు విని బెంబేలెత్తిపోయి "ఒరే! నువ్వు రాసిన వన్నీ రైటేనా అని? పక్కవాడి దగ్గర మెల్లగా చూసైనా రెండూ ప్రశ్నలూ ఎక్కించేయాల్సింది'' వాడిని అనుమానంగా అంచనా వేస్తూ అంది.

"అలాంటి వెధవ సలహాలు మాత్రం ఇవ్వకు సుమీ! డిబా రయిపోగలడు.'' ఆవిడ పద్ధతి చిర్రెత్తించింది.


మర్నాడు లెక్కలు పరీక్ష. శ్రీమతి ఊరుకుంటుందా? పోరు భరించలేక వెళ్ళాను.

శ్రీనిధి కనిపిస్తే కడిగేశాను.

"సారీ, గురూ! ఆ సంగతే మరిచిపోయాను.''

"ఆ మాత్రం గుర్తు లేదూ?'' నా నిష్ఠూరం.

"నా స్థానంలో ను వ్వుంటే తెలుస్తుంది. ఘడియ కో కొత్త మొహం, నిముషాని కో నెంబరు, ఎలా ధావటం? ఎవరిని కాదన్నా కోపాలే!'' వాదనకి దిగాడు.




అతని సమక్షం నేను వాంఛించలేదు. లెక్కలుగాని చెట్టెక్కిందా చికాకే. ఏడా దంత నిర్వ్యాపారత్వంతో మనిషి మరీ బడుద్ధా యయ్యే అవకాశాలు ఎక్కువ ఈ రోజుల్లో.

అందుకే మళ్లీ తీర్థయాత్రకు టూరిస్టులో బయలుదేరి ప్రతి క్షేత్రంలో పెరుమాళ్లని దర్శించుకున్న చందంగా ప్రతివారినీ కలిసి విన్నవించుకున్నాను. మా వాడిని క్లోజప్‌లో చూపించాను.

ఎట్లాగో లోపలకు దూరి డ్యూటీ చార్టులో ఎవరు పడిందీ తెలుసుకుని బయటపడ్డాను. అరుణమణి. ఆమె నా బి.ఇడి. క్లాస్‌మేట్. చెప్పి చూశాను.

"తప్పకుండా చూస్తా మాస్టారూ!" అంది. నాకామె మాటల్లో మా వాడు పరీక్షలో తప్పకుండా చూస్తా నన్నట్లే వినిపించింది. ఎవరో ఆమెను పిలిస్తే వెళ్లిపోయింది.

నేను స్కూలు నుంచి వచ్చేసరికి బిక్కమొహం వేసి ఎదురయ్యాడు సింధూర్.

"ఏవండీ! ఏం చెప్పారో, ఎవరితో చెప్పారో? వాడి పరీక్ష పోవటం ఖాయం" బోర్డు వారి కంటే ముందు మా ఆవిడే తీర్మానించేసింది.

"ఏరా, అరుణమణి చెప్పలేదా?"

"లేదు." ముక్తసరి సమాధానం.

"పోనీ, పాసయి ఏడుస్తావా?"

"పాస్ మార్కులు రావచ్చు" ఏక వాక్య ప్రసంగమే.

ఆ సాయంత్రమే అరుణమణి దగ్గరకు వెళ్లి ఏడా పెడా దులిపేశాను.

"మాస్టారూ! ఎందుకండీ, అలా రెచ్చిపోతారు? మా కష్టాలు మీ కేం తెలుసు? వరండా చీఫ్ మమ్మల్ని నానా మాటలూ అన్నాడు. అలుసిచ్చి విద్యార్థులను పాడు చేస్తున్నామని. అందులోనూ మధ్యలో స్క్వాడ్ ఒకటి! ఏం చేయను? మీకు పడితే తెలుస్తుంది" అటునుంచి జవాబు సైతం దురుసుగానే ఉంది.

వాగ్వివాదం అంతటితో చల్లార్చి, తిన్నగా ఇంటికి దూరమెంతో కొలుచుకున్నాను.

ఏడాది గడిచిపోయింది.

ఒకరోజు నా పేర ఒక కవ రొచ్చింది. నన్ను ఇన్విజిలేటర్‌గా అపాయింట్ చేశారు. ఈ పదకొం డేళ్ల సర్వీసులో ఎలిమెంటరీ వాళ్లను సెవెన్త్ పరీక్షలకు ఇన్విజిలేటర్‌గా వేయటం ఇదే ప్రథమం.

తప్పించుకునేందుకు వీ ల్లేదని సారాంశం.

వెధవ బి.ఇడి. క్వాలిఫికేషన్ ఒకటే ఉడ్చింది కదూ! అందుకూ ఈ సత్కారం.

"అమ్మా, అరుణమణీ! ఏ నోటితో అన్నావో కాని, నీ ఆశీర్వాద బలం మా చెడ్డది."

మా అసిస్టెంటుకు ఛార్జి అప్పగించి నా విధులకు హాజరయ్యాను.

మొట్టమొదటి రో జేమో, మా తొందరగా బయలుదేరిపోయానండీ!

"హాయ్!"



కారణం

"ఏమిటండీ? ఈ నగరంలో ఎప్పుడు 'శోకరసచిత్రం' వచ్చినా కేవలం ఈ థియేటర్‌లోనే ప్రదర్శిస్తారెందుకు?" ప్రశ్నించాడు ఓ ప్రేక్షకుడు.

"మా థియేటర్ ప్రక్కనే కాలవ ప్రవహిస్తూ ఉంది గదా? అందుకు." అన్నాడు మేనేజర్.

"దానికీ, దీనికీ సంబంధమేమిటి సార్?" తిరిగి అన్నాడు ఆ ప్రేక్షకుడు.

"థియేటర్‌లోని కన్నీళ్లు అందులోకి వదిలేస్తూ ఉంటాం!" గర్వంగా అన్నాడు మేనేజర్.

బచ్చు వీర్రాజు [రాజమండ్రి]

"నమస్తే."

"బాగున్నావా అన్నా?"

"చాన్నాళ్లయింది. కలుద్దా మనుకుంటుంటే లక్కీగా కలిశావు."

"నువ్వా! మా కేం కాలు మీద కాలేసుకుని వంపిస్తాం. అలా కాఫీ తాగొద్దాం."

ఇలా రకరకాల పిలుపులు, పలురకాల పలకరింపులు, కొత్త కొత్త చుట్టరికాలు, ఆదరణలు, అభివాదాలు - అన్నీ ఆ రోజు నుంచే మొదలు.

మొదటి రోజేదో మెల్లగా అందరినీ తప్పించుకుని వెళ్లిపోయాను. రెండోరోజు తప్పించుకుపోదా మంటే తప్పుతుందా? అసలే ఆంగ్ల భూతం ఒకటి నా పాలిట.

"ఏ మన్నా! నిన్న మొహం చాటు చేశావు? ఈ రోజు పక్కదారి నుంచి పోతావని ముందే కాపేశాను. ఇదిగో నా మేనల్లుడు ముఖేష్! నెంబ రిదిగో ఈ స్లిప్ మీద ఉంది. జాగ్రత్తగా చూసుకో! నీ వాడిలాగా" ఫకీర్ ఏదో బెదిరింపు మళ్లే చెప్పాడు. వాడు మా వీధి గూండా.

"అరె! మన మాస్టారే! అంకుల్‌కి నమస్కారం చెయ్యమ్మా! నువ్వు ఈ పరీక్షలకు పడటం మా అదృష్టం. మా అమ్మాయి ఇంద్రజ. అసలే ఇంగ్లీషు బోర్ అని ఒకటే గోల. కనీసం బిట్ అయినా కవర్ చేశా వంటే నీ మేలు మరవను." రమణీలత తన పైట సవరింపులతో నన్ను ఉబ్బించాలని చూసింది.

ఇలాగే తలొకరూ రావటం, ఒక నెంబరు చెప్పటం. నా బు ర్రేమైనా కంప్యూటరా? కానీ, గీనీ అని నసుగుతే పీక్కుతినే రకాలే ఎక్కువగా తారసపడ్డాయి.

అదే సమయంలో మా గ్రామ సర్పంచ్ ఓ పదిమంది కుర్రాళ్లని వెంటపెట్టుకుని వచ్చి, నమస్కార బాణాలు వాళ్ల చేత నా గుండెల మీద గురి పెట్టి వేయించి - "మేస్టూ! ఈ పచ్చచొక్కా వాడు మ నూరి మునసబు కొడుకు. ఈడికి ఇంగ్లీషు రాదంట. ఆ ఎర్ర చొక్కా వాడు మన ఎర్రినాయుడి మనవడు. ఈడికి లెక్కలు రావంట. ఇక అందరి గురించి చెప్పేకంటే ఇద్గో! ఈ పది నెంబర్లూ పట్టుకెళ్లు. స్లిప్పులే ఎట్టిస్తావో, మ రేం సేయిస్తావో నీ ఇష్టం. ఇప్పటికే మూడేళ్లయి పరీచ్చల కెల్తున్నారు. మ నూరి పరువు నీ సేతుల్లో పెడ్తున్నా!" అని ఏకరవు పెట్టాడు.

వీడి దుంపతెగ! ఈ సోంబేరి గాళ్లందరినీ నా మీద వదిలిపెట్టా డేంటీ? ఎప్పుడో అంతరించిపోయిన ఘజనీ, ఘోరీల వంశం తిరిగి నా కళ్ల ముందు పునరుద్భవించిందా అనిపించింది.

కా దంటానా? అంటే కరిచేయడూ! లోపలకు వెళ్లి నా పేపర్ల కట్ట తీసుకుని రూంలోకి నడిచాను. అమ్మాయిల రూము అది. అ దేంటో, నన్ను చూసి ఇంత అంత గంతులు కాదు.

నా బ్యాగీ, షో బనీను, నా కుర్రతనం, మీసకట్టు చూసిన ఆనందమా? వీడా! వీ డయితే పరవాలేదు. లూజే నన్న సంతోషమా?

మొదటి గంట మోగటంతోనే మొదలయింది

రూమ్‌లో గోల. ఇస్ మని ఒకరు, వుష్ మని ఒకరు. అటొక రెక్క, ఇటొక రెక్క లాగినట్లయింది పరిస్థితి. పోనీ పిల్లల మీద జాలిపడి నాలుగు ముక్కలు చెబుదా మంటే అది 'రూల్‌కి విరుద్ధం. రూలు, గీలు పక్కకి నెట్టేస్తే - ఈ మం దంతటికీ ఎక్కడి కని?

ఈ హడావుడి, గందరగోళంలో ఎవ రెవరో ఇచ్చిన నెంబర్లన్నీ జ్ఞాపకానికి రామని సమ్మె ప్రారంభించాయి.

ఆ రోజు అలా గడిచిపోయింది.

మర్నాడు -

"ఏం టట్లా చేశారు? నెంబ రిస్తే కనీసం చెప్పనయినా లేదు?"

"తల తిప్పనివ్వలేదట ..."

"ఫ్రెండ్‌షిప్ అంటే ఇదా?"

"ఇంగ్లీమ మా అమ్మాయికి చెప్పలేదట? కొందరికి చెప్పి, మరికొందరికి చెప్పకపోవటం ... ఏమి టా పక్షపాత వైఖరి?"

నిందలు - నిష్ఠూరాలు, హూంకరింపులు - అదిలింపులూ - అన్నింటినీ గయలో వదిలేసినట్లు వదిలేశాను.

లోపలకు వెళ్లబోతూ వెనక్కి తిరిగాను ఎవరో రాయి ముక్క విసరగా. విస్సు! నా క్లాస్‌మేట్. నెంబరు, స్లిప్పూ రాకెట్లా చేసి విసిరాడు. చేతి



"పిలువు"

"మొన్న మా ఆవిడ ఊరు వెళ్ళినప్పుడు వంట ఇంట్లో అన్నం గిన్నె నన్ను పిల్చిందిరా"

"అరే! అట్లా ఎలా జరిగింది. నీకేమన్న అతీంద్ర శక్తులు వున్నాయా"!

"శక్తులా నాబొందా! పొయ్యిమీద అన్నంగిన్నె మాడిపోయి పొగలు నేను ఉన్న రూంలోకి వచ్చాయి అదీ సంగతీ!!

"క్రేక్వీల్" [ఖమ్మం]

మీద నెంబర్ రాసి చూపిస్తున్నాడు. దాన్ని పట్టించుకోలేదు.

"మా పినమామ గారి అబ్బాయి. వరప్రసాదం. వీడి నెంబరు ..." మా ఇంటి ఓనర్. నిర్లక్ష్యంగా కదిలాను.

ఎవరివో కేకలు, పిలుపులు.

పేపర్ల కట్ట పట్టుకుని బయలుదేరాను.

"ఆహా! మళ్లీ మనకేలాగుందే" నిన్నటి అమ్మాయిల సంబరం.

కాని నేను మరో రూములో ప్రవేశించాను. ఆ రూమ్‌లో కుర్రాళ్ల సంతోషం అంత ఇంత కాదు. అయినప్పటికీ నిన్నటి వాతవరణం ఈ రోజు చొరబడనివ్వలేదు. బయట ఏ మనుకుంటా రని గాని, ఏం చేస్తా రనిగాని నే నిప్పుడు ఆలోచించటంలేదు.

నే నాలోచించేదల్లా అప్పుడు సింధూర్ కోసం టీచర్లను బతిమాలితే వాళ్లు ప్రవర్తించిన తీరుపై నేను అనవసరమైన రంగులు పులుముకుని తీరని నిష్ఠూరా లాడాను.

వా ళ్లలా కరాఖండీగా ఉండబట్టే స్వయం ప్రతిభతో నెగ్గిన విద్యార్థిగా నా హృదయంలో స్థానం సంపాదించాడు. ఆ సంతృప్తి నాకు చాలు.

ఈ సంఘటన లన్నీ జరిగాక చిన్నప్పుడు ఓలేటి మాస్టారు ఏది చెప్పినా 'పీత కష్టాలు పీతవి" అంటూండేవారు. దాని కర్థం అడిగితే దాటవేసేవారు.

బహుశా ఇటువంటివే నేమో!

★

